# జిల్లా రాజ పత్రము

# పార్ట్ – 1

**సంఖ్య : 45/2017 నిర్మల్ జిల్లా తేది : 13.11.2017**

## తెలంగాణ ప్రభుత్వం

## రెవెన్యూ (భూ.సే.) శాఖ

ప్రొసీడింగ్ నెం. జి1/1295/2017 కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయము

నిర్మల్ జిల్లా తేది: 13.11.2017

తెలంగాణ ప్రభుత్వము/జిల్లా కలెక్టర్, నిర్మల్ గారి ఆదేశానుసారం నిర్మల్ జిల్లా: దిలావర్పూర్ మండలము కాల్వ గ్రామములో విస్తీర్ణం ఎ. 2-09 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం ఎస్ ఎల్ ఆర్ వంతెన కం నిమ్మల చెక్ డ్యామ్స్ స్వర్ణ ప్రాజెక్ట్ దగ్గర నిర్మాణం నిమిత్తం సదరు భూ సేకరణ ప్రకటన జారీ చేయనైనది.

కావున పైన తెలిపిన ప్రాజెక్టు నిర్మాణమునకు నిర్మల్ జిల్లా దిలావర్పూర్ మం. కాల్వ గ్రామములో భూముల విస్తీర్ణం. ఎ. 2-09 గుంటల/హెక్టార్ల నిర్దిష్ట కొలతలు, దిగువ వివరాలతో యున్న భూములు భూ సేకరణ చేయుటకు ప్రతిపాదించనైనది.

| గ్రామము: కాల్వ | | | | | మండలము: దిలావర్పూర్ | | జిల్లా: నిర్మల్ | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | సరి హద్దులు (సర్వే నం.) | | | | |
| క్రమ సంఖ్య | సర్వే నం. | ఖాస్రా విధము | భూమివిధము | భూ సేకరణ చేయు విస్తీర్ణము ఎ . గు | భూమి పట్టదారు/అనుబవదారు/ఆ సక్తిదారు పేరు మరియు తండ్రి పేరు చిరునామా | ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | నిర్మాణములు/వృక్షములు మరియు ఇతరములు (సంఖ్య మరియు రకముతో సహా) |
| 1 | 254 | పట్టా | ఖుష్కి | 0.03 | దాకలి రమేష్ తం. బాలన్న ని. కాల్వ | | 268 | 253 | | లేవు |

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 2 | 255 | పట్టా | ఖుష్కి | 0.03 | పాతని పోతన్న<br>తం. ఎడ్లన్న ని. కాల్వ | 253 | 256 | 256/2 | 254 | లేవు |
| 3 | 256 | పట్టా | ఖుష్కి | 0.28 | పాతని శివన్న<br>తం. రాజన్న ని. కాల్వ | 255 | 258 | 256/2 | 254 | లేవు |
| 4 | 257/1 | పట్టా | ఖుష్కి | 0.01 | చాకలి చిన్న సాయన్న<br>తం. ఎర్ర సాయన్న ని. కాల్వ | 256 | 260 | 257/2 | 258 | లేవు |
| 5 | 257 | పట్టా | ఖుష్కి | 0.30 | చాకలి లక్ష్మి బాయి<br>బ. బాలన్న ని. కాల్వ | 256 | 260 | 257/2 | 258 | లేవు |
| 6 | 258 | పట్టా | ఖుష్కి | 0.08 | చాకలి లక్ష్మి బాయి<br>బ. బాలన్న ని. కాల్వ | 256 | 259 | 257 | 268 | లేవు |
| 7 | 260 | పట్టా | ఖుష్కి | 0.01 | చాకలి చిన్న సాయన్న<br>తం. ఎర్ర సాయన్న ని. కాల్వ | 257 | 261 | 260/2 | 259 | లేవు |
| 8 | 267 | పట్టా | ఖుష్కి | 0.01 | సోమ చిన్న<br>తం. ఆశన్న ని. కాల్వ | 256 | 271 | 259 | 268 | లేవు |
| 9 | Road | Road | Road | 0.14 | రోడ్ | - | - | - | - | లేవు |
| | | | | | | | | | | లేవు |
| మొత్తము | | | | 2.09 | | | | | | |

ఈ ప్రకటన భూ సేకరణ, నష్ట పరిహారం, మరియు పునరావాస మరియు పునరుపాధి కల్పన, (పారదర్శకత మరియు న్యాయబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు) చట్టం 2013 (కేంద్ర చట్టం నం. 30/2013) కు సవరించబడిన తెలంగాణ చట్టం భూ సేకరణ, నష్ట పరిహారం మరియు పునరావాస మరియు పునరుపాధి కల్పన (సవరణ తెలంగాణచట్టం - 2016 (చట్టం 21/2017) లోని సెక్షన్ 11 (1) లో గల అంశాల ప్రకారము ఎవరికీ సంబంధించిన వారికి చెందును.

సదరు భూములకు సంబంధించిన నక్షను జిల్లా కలెక్టరు, నిర్మల్ గారి కార్యాలయము నందు ఉంచడమైనది. వాటిని ఏ పని దినములలో పనివేళలయందు తనిఖీ చేసుకొనవచ్చును. తెలంగాణ ప్రభుత్వము కలెక్టరు మరియు ప్రభుత్వ ఆదేశాల అనుసారము నియమించబడిన రాజస్వ మండల అధికారి నిర్మల్ మరియు అతను/ఆమె సిబ్బందిని, సదరు భూ సేకరణ చేపట్టే భూమిని సర్వే చేసి భూమి మట్టము తెలిసికొనుటకు/భూమిని త్రవ్వటానికి, బోర్లు వేయడానికి, కేటాయించిన పనులను అమలు చేయుటకు, కావలసిన పనులను నిర్వహించు నిమిత్తము ఇందు మూలముగా అధికారము ఇచ్చినారు. సదరు చట్టము సెక్షన్ 12 లో పొందుపర్చినారు.

ప్రకటన ప్రచురించిన తేది నుంచి (కలెక్టరు గారి నుంచి) ముందస్తు అనుమతి లేకుండా సదరు భూములపై ఎవ్వరూ ఎలాంటి వ్యవహారాలు అనగా అమ్మకం/కొనుగోలు మొ.నవి లేదా సదరు భూములపై ఎలాంటి తాకట్టు చేయడం లాంటి పనులు చేయరాదని సదరు చట్టములోని సెక్షన్ 11(4) క్రింద తెలుపడమైనది.

ఆసక్తి గల వ్యక్తుల నుంచి ఈ భూ సేకరణపై ఎలాంటి అభ్యంతరాలు మరియు ఆక్షేపణలు ఉన్నచో లేదా నష్టపరిహార సంప్రదింపుల ద్వారా పరిష్కారం లలో బాధితులున్నచో సదరు వ్యక్తులు ఈ ప్రకటన వెలువడిన తేది నుంచి 60 (అరవై దినములు) దినములలోపల సంబందిత జిల్లా కలెక్టరు/అదీకృత అధికారికి సదరు చట్టం లోని సెక్షన్ 15 క్రింద గల అంశాల ప్రకారం తమ అభ్యంతరాలను సమర్పించుకోవచ్చును.

సం/-
రాజస్వ మండలాధికారి మరియు
భూ సేకరణ అధికారి నిర్మల్

సం/-
సంయుక్త పాలనాధికారి
నిర్మల్

సం/-
జిల్లా పాలనాధికారి
నిర్మల్